క్లుప్తంగా

సేవా దృక్పథంతో పని చేయాలి



ఔషధాలను తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ విజయలక్ష్మి

మోమిన్‌పేట: ఆస్పత్రికి వచ్చే రోగులకు సేవా దృక్పథంతో పని చేయాలని ఎంపీడీఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ఆమె మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆస్పత్రిలో అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయా అంటూ వైద్యుడు రషీద్‌ను అడిగారు. ఆస్పత్రికి వచ్చే రోగులు పేదలే ఉంటారని ఆమె పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరికి సరైన వైద్య పరీక్షలు చేయాలన్నారు. రక్త నమూనాలు తీసుకొని పరీక్షలు జరిపి తగిన చికిత్స చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మన్‌మోహన్‌రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



ఆసిఫ్‌ఖాన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొడంగల్ రూరల్: కొడంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్‌గా ఆసిఫ్‌ఖాన్‌ను ఎన్నుకున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం సన్మానించారు. ఆసిఫ్‌ఖాన్ మరెన్నో ఉన్నత పదవులు పొందుతూ ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంతుకుమార్, నాయకులు పాల్గొన్నారు.

గ్యాస్ ప్రొసీడింగ్‌ల అందజేత



ప్రొసీడింగ్‌లు అందుకున్న మహిళలు

దోమ: ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాలేపల్లి గ్రామంలో మహిళలకు మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ ప్రొసీడింగ్‌లను సీనియర్ నాయకుడు రాఘవేందర్‌రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారందరికీ ధ్రువపత్రాలు అందజేశారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింహులుగౌడ్, నాయకులు బసప్ప, నర్సింహులు, దస్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐలో సిబ్బందిని పెంచాలి



బ్యాంకులో జనాల రద్దీ

దోమ: స్థానిక ఎస్‌బీఐలో అదనపు సిబ్బందిని నియమించాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గోవర్ధన్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో ఎస్‌బీఐకు వచ్చిన రద్దీని చూసి అవాక్కయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఒకే ఒక్క ఎస్‌బీఐ ఉందని, అందులో లక్షల మంది ఖాతాదారులు ఉన్నాయని తెలిపారు. దీంతో నిత్యం వందలాది మంది ఖాతాదారులు బ్యాంకు రావడంతో రద్దీగా మారుతుందని వాపోయారు. బ్యాంకు సిబ్బంది సక్రమంగా లేకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు బ్యాంకులో సిబ్బందిని నియమించి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆయన కోరారు.

పేదలకు అండగా ఉంటా

తాండూరు రూరల్: పేద ప్రజలకు తనవంతుగా సేవ చేస్తానని భూ కై లాస్ వ్యవస్థాపకుడు వాసుపవార్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని అంతారం తండాలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం రాత్రి శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయంలో క్రీడా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం దసరా పండగ సందర్భంగా తండాలోని పేద గిరిజనులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాంతి పవార్, ఇందిరా పవర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నూతన పాలకవర్గం నియామకం

- మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా మల్లేశ్‌యాదవ్
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



మహేందర్‌రెడ్డి చైర్మన్



మల్లేశ్‌యాదవ్ వైస్ చైర్మన్

మర్పల్లి: ప్రభుత్వం ఇటీవల మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మార్కెట్ కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 20వ తేదీన మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ నెల 8న పాలకవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించాల్సి ఉన్నా అనివార్య కారణాలతో జాప్యం అవుతుందన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ విదేశీ పర్యటన నిమిత్తం ప్రమాణ స్వీకారం వాయిదా పడిందన్నారు. స్పీకర్, ప్రభుత్వం ఆదేశాల మేరకు మర్పల్లి మార్కెట్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఈ నెల 16న ఉంటుందన్నారు. ఇప్పటికే పాలకవర్గం సభ్యులకు నియామక ఉత్తర్వుల కాపీలను అందజేసినట్లు తెలిపారు. ప్రమాణ స్వీకారం తరువాత మర్పల్లి మార్కెట్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు.

నూతన పాలకవర్గం ఇదే

పేరు	హోదా
ఎల్లనొళ్ల మహేందర్‌రెడ్డి	చైర్మన్ (దేవరాంపల్లి)
గూడెం మల్లేశ్‌యాదవ్	వైస్ చైర్మన్ (మర్పల్లి)
కెలావత్ నిర్మలబాయి	డైరెక్టర్ (మర్పల్లి తండా)
ఉప్పరి రమేశ్	డైరెక్టర్ (రావులపల్లి)
మేతరి సుగ్రీవ్	డైరెక్టర్ (ఘనాపూర్)
కటిక శౌకత్	డైరెక్టర్ (పట్లూర్)
పి.రాజశేఖర్	డైరెక్టర్ (తుమ్మలపల్లి)
గౌండ్ల నర్సింలు	డైరెక్టర్ (కొత్లాపూర్)
ఎస్.నర్సింలు	డైరెక్టర్ (బంట్వారం, బస్తాపూర్)
పి.యాదగిరి	డైరెక్టర్ (బంట్వారం)
ఎస్.ఇసాక్	డైరెక్టర్ (బంట్వారం, తొర్మామిడి)
బంటు వెంకటేశం	డైరెక్టర్ (మోమిన్‌పేట్, దుర్గంచెరువు)
చాకలి శివరాజ్	డైరెక్టర్ (మర్పల్లి)
దాకన్‌గారి కృష్ణారెడ్డి	డైరెక్టర్ (మర్పల్లి)
ప్రవీణ్‌రెడ్డి	డైరెక్టర్ (పీఏసీఎస్ చైర్మన్)
జిల్లా మార్కెటింగ్ అధికారి	
జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ	
మర్పల్లి గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి	

అబ్బురపర్చిన కళారూపాలు



పులి వేషధారణలో కళాకారుల ప్రదర్శన

బొంరాస్‌పేట: తిరుమలలో జరుగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో తెలంగాణ కళారూపాలు అబ్బురపరుస్తున్నాయి. రెండు రోజులుగా వికారాబాద్ జిల్లా కళాకారులు పలు తెలంగాణ జానపద కళారూపాలపై ప్రదర్శనలిస్తున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన ఘట్టం గరుడవాహనం ఊరేగింపులో బుధవారం ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అశోక్ మాస్టర్ నేతృత్వంలో లంబాడీ, ధీంసా రూపాల్లో 89 మంది జానపద కళాకారులు ప్రదర్శిస్తున్నారు. ఉదయం మోహిని అవతారం, సాయంత్రం గరుడవాహన పల్లకీసేవ ఊరేగింపుల్లో ప్రదర్శనలిచ్చారు. వీటిలో కృష్ణయ్య, శకనప్ప, కౌముది, రమణమ్మ, అమృత, గుండుమాల్ కృష్ణ, హన్మంతు, పెంటప్ప, అనంతయ్య, రవికాంత్, శంకర్‌రెడ్డి, మాధవి, అన్నపూర్ణ, లక్ష్మి తదితరులు ఉన్నారు.

పాదయాత్రకు తరలిరండి

దౌల్తాబాద్: ఫార్మా కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ బుధవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో దుద్యాల మండలం పోలేపల్లిలో జరగనున్న పాదయాత్రకు దౌల్తాబాద్ నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మహిపాల్, మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ.. పేద రైతుల భూములను బలవంతంగా తీసుకుని ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడం తగదన్నారు. ఈ పాదయాత్రకు మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి హాజరు కానున్నా రని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భీములు, రమేశ్, వీరేందర్, మంతశ్రీనివాస్, సంతోష్, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాకు వ్యతిరేకంగా..

దుద్యాల్: ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా చేపట్టే పాదయాత్రకు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని బీఆర్‌ఎస్ దుద్యాల్ మండల యూత్ ప్రెసిడెంట్ బోగమోని సురేశ్ రాజ్ కోరారు. మంగళవారం హకీంపేటలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో మాట్లాడారు. వ్యవసాయ భూముల్లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీని రద్దు చేయాలంటూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రైతులకు అండగా మహా పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు.



దౌల్తాబాద్: మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేతలు

ఒక్కేసి పువ్వేసి చందమామ

తాండూరు టౌన్ : మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మంగళవారం కార్యాలయ ఆవరణలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. మున్సిపల్ మహిళా సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్నాపరిమళ్, కౌన్సిలర్ విజయాదేవి తదితరులు సంబరాల్లో పాల్గొని ఆడి పాడారు. అలాగే మిగతా చోట్ల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి.



దుద్యాల్: ఆకట్టుకున్న చిన్నారుల కోలాటం



తాండూరు టౌన్ : ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతున్న మహిళలు



దుద్యాల్: నెత్తిన బతుకమ్మతో చిన్నారి



తాండూరుటౌన్: మున్సిపాలిటీలో జరిగిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



తాండూరు టౌన్: 11వ వార్డులో బతుకమ్మ సంబరాలు

కొడంగల్ మార్కెట్ వైస్ చైర్మన్‌గా దుద్యాల్‌వాసి



వేణుగోపాల్

దుద్యాల్: కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా దుద్యాల్‌కు చెందిన ఆకారం వేణుగోపాల్ నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. నియామకానికి సంబంధించిన వివరాలు అధికారికంగా బుధవారం వెలువడతాయన్నారు. ఇందుకు సహకరించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, మాజీ సర్పంచ్ ఖాజాకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి చేయూత

కుల్కచర్ల: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఉన్న రైతుల కుటుంబాలకు సంఘం అండగా ఉంటుందని పీఏసీఎస్ సీఈఓ బక్కారెడ్డి, డైరెక్టర్ కొండయ్య అన్నారు. మంగళవారం మండలంలోని సాల్వీడు గ్రామానికి చెందిన చెంచుదాసరి లక్ష్మయ్య గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న పీఏసీఎస్ పాలకవర్గం గ్రామానికి వెళ్లి బాధిత రైతు కుటుంబానికి సహకార సంఘం తరఫున రూ.9 వేల నగదు అందించారు. కార్యక్రమంలో స్థానికులు రాములు, లాలయ్య, శ్రీనివాస్, హాస్టల్ రాములు, హన్మయ్య, ఈ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

తాండూరు: పట్టణానికి చెందిన సీనియర్ డాక్టర్ జయప్రసాద్ కుటుంబాన్ని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల జయప్రసాద్ తండ్రి పరందాములు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం డాక్టర్‌ను కలిసి ఓదార్చారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, డాక్టర్ సంపత్‌కుమార్, కరణం పురుషోత్తంరావు తదితరులు ఉన్నారు.

స్పీకర్ జిల్లాలో రోడ్లు అధ్వానం



మహాసభలో మాట్లాడుతున్న వెంకటరాములు

- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటరాములు, జగదీష్
- పార్టీ మహాసభలో నాయకుల ఆరోపణలు

ధారూరు: నిరుద్యోగుల ఉపాధి కల్పన కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటరాములు, జగదీష్ డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా 4వ మహాసభను మంగళవారం ధారూరులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల, కళాశాలలు ఏర్పాటు చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ధారూరు–చింతకుంట మధ్యలో కాగ్నా ఉప నదిపై నిర్మించిన వంతెన పూర్తి చేయాలన్నారు. స్పీకర్‌గా ఉన్న ప్రసాద్‌కుమార్ జిల్లాలో రోడ్లన్నీ అధ్వానంగా మారాయన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని కేంద్రంపై దుమ్మెత్తి పోశారు. రాష్ట్రంలో రుణమాఫీ కాని వారందరికీ మాఫీ వర్తింపజేయాలని కోరారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. ఉపాధి కూలీ డబ్బులను రోజుకు రూ. 600లకు పెంచాలన్నారు. అంతకుముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మహిపాల్, మండల అధ్యక్షుడు సుభాష్, నాయకులు చంద్రయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ నియామకం

మహాసభ అనంతరం సీపీఎం ధారూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎం.సుదర్శన్, సభ్యులుగా ఉలెందర్, లాలయ్య, యాదయ్య, నర్సింహులు, లక్ష్మయ్యలను తీసుకున్నారు.

భగీరథ నీరు స్వచ్ఛమైనది



కోట్‌పల్లిలో మాట్లాడుతున్న మిషన్ భగీరథ ఎస్‌ఈ అంజనేయులు



కుల్కచర్ల: శిక్షణలో మాట్లాడుతున్న డీఈ సుబ్రమణ్యం

ఎస్‌ఈ అంజనేయులు

బంట్వారం: మిషన్ భగీరథ నీరు ఎంతో స్వచ్ఛమైనది, దీనిపై ప్రజలకు మరింతగా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని మిషన్ భగీరథ ఎస్‌ఈ అంజనేయులు అన్నారు. మంగళవారం కోట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నీటి సహాయకుల శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. నీటి సరఫరాకు సంబంధించి సహాయకులకు ఆయన పలు సూచనలు చేశారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ప్రజలకు మంచి నీరు అందించాలన్నారు. నీటి సహాయకులు ఎవరి పనులను వారు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఎక్కడైనా పైప్ లైన్‌ల లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. అలాగే నీటి వృథాను అరికట్టి పొదుపుగా వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఎంట్రా డీఈ తేజబాబు, ఎంపీడీఓ డానియల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుమాధవ్, పంచాయతీ కార్యదర్శులు, నీటి సహాయకులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో ఇబ్బందులొద్దు

కుల్కచర్ల: తాగునీటి సరఫరాలో సహాయకులు చురుకుగా వ్యవహరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సుబ్రమణ్యం పేర్కొన్నారు. మంగళవారం కుల్కచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వాటర్‌మెన్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటి సరఫరాలో తెలివిగా ప్రవర్తించాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో గ్రామానికి సరిపడా నీరు వచ్చిన అనంతరం గేట్‌వాల్స్ ఆపివేయడం, గ్రామంలోకి నీరు సరైన విధంగా చేరేలా వ్యవహరించాలన్నారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న చేతిపంపుల పనితీరును ఎప్పటికప్పుడు పరీక్షించాలన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం

కుల్కచర్ల: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో మంగళవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం సందడిగా కొనసాగింది. 2002–03 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఒక చోటుకు చేరి పాత జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సరదాగా మాట్లాడుకున్నారు. అనంతరం నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో నాటి విద్యార్థులు



మోమిన్‌పేట: టేకులపల్లిలో

అమ్మవారి రూపం.. అపురూపం

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారు మంగళవారం గాయత్రీదేవి, లక్ష్మీదేవి రూపాల్లో దర్శనమిచ్చారు. అలాగే జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో వివిధ రూపాల్లో జగన్మాతకు భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి అమ్మవారి సేవలో భాగస్వాములయ్యారు. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లో మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. – సాక్షి, నెట్‌వర్క్



కుల్కచర్ల: అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు



అనంతగిరి: భగవద్గీత పారాయణం చేస్తున్న గీతావాహిని బృందం



అనంతగిరి: వైభవలక్ష్మి ఆలయంలో..



కొడంగల్ రూరల్: అమ్మవారి సేవలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి



తాండూరు టౌన్: కరెన్సీ నోట్లతో అమ్మవారు



తాండూరు టౌన్: వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో కుంకుమార్చన



మర్పల్లి: పూజలో ఎస్‌ఐ సురేశ్



అనంతగిరి: చంద్రప్రభ వాహనంపై పద్మనాభుడు



దుద్యాల్: హస్నాబాద్‌లో